క్లుప్తంగా

కొనసాగుతున్న మల్లన్న జాతర


మల్లన్నను దర్శించుకుంటున్న రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పిల్లుట్ల, పాంబండ గ్రామాల్లో మల్లికార్జునస్వామి జాతర కనుల పండువగా కొనసాగుతోంది. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మల్లన్నను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, నాయకులు సుహాసినిరెడ్డి, చింతల కర్ణాకర్‌రెడ్డి, నవీన్‌గుప్తా పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా యాదవ సంఘం నేతలు ఏర్పాట్లు చేశారు.

కంప్యూటర్ డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు


ల్యాబ్ ప్రారంభిస్తున్న మహావీర్ సభ్యులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మహావీర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మహావీర్ సంస్థ ప్రతినిధులు డిజిటల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్‌లను అందజేశామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ పరికరాలు, డెస్కులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నీరజ, మహావీర్ ప్రతినిధులు బాదల్ జైన్, ప్రీతమ్, రశ్మీ, శ్రీనివాసన్, ఉత్సవ్, కంప్యూటర్ ఆపరేటర్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


కృష్ణ (ఫైల్)

మనోహరాబాద్(తూప్రాన్): ఇంట్లో గొడవపడి వ్యక్తి బయటకు వెళ్లిపోయిన సంఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన చుక్క కృష్ణ(55) ఈ నెల11న ఇంట్లో గొడవపడి బయటకు వెళ్లిన ఇంటికి రాలేకపోవడంతో చుట్టు పక్కల బంధువుల ఇళ్లలో వెతికినా.. సమాచారం లభించలేదు. దీంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

అసంపూర్తి రోడ్లు పూర్తి చేయండి


కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న మల్లేశం

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో అసంపూర్తిగా, అధ్వానంగా తయారైన రోడ్లను వెంటనే బాగు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అజ్జమర్రి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

ఫిర్యాదుల స్వీకరణ

మెదక్ మున్సిపాలిటీ: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ బాలస్వామి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రామాయంపేట మండలం శివాయపల్లికి చెందిన ఉడుత శ్రీలత నన్ను నా కొడుకును, మా అమ్మను చంపుతానని భర్త బెదిరిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. అలాగే సోమక్కపేటకు చెందిన మానస సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేస్తుండగా.. అదేగ్రామానికి చెందిన కొందరు అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్పీ చట్ట ప్రకారం న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

హవేళీఘణాపూర్(మెదక్): ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ మండలంలోని శివ్వాయిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుమ్మరి యాదగిరి(45) కొంత కాలంగా మద్యంకు బానిసై పని లేకుండా తిరుగుతున్నాడు. దీంతో సోమవారం కుటుంబ సభ్యులు పెళ్లికి వెళ్లగా, ఇంట్లో ఎవరు లేని సమయంలో అప్పుల బాధతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలకేంద్రం ఏర్పాటు చేయరా?

దళారుల చేతిలో పాలు
- 16 ఏళ్లుగా తుప్పు పడుతున్న సామగ్రి
- పట్టించుకోని అధికారులు

అల్లాదుర్గం(మెదక్): పాడి రైతులు దళారుల చేతిలో మోసపోకుండా పాల కేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టి 16 ఏళ్లు అవుతోంది. లక్షలాది రూపాయలతో పాలకేంద్రం సామగ్రి కొనుగోలు చేసిన ఏర్పాటు కాలేదు. 16 ఏళ్లుగా సామగ్రి తుప్పు పడుతున్నా.. ఎవరు పట్టించుకోవడం లేదు.

అల్లాదుర్గం పట్టణంలో పాలకేంద్రం ఏర్పాటు కలగానే మిగిలింది. అల్లాదుర్గం, అప్పాజీపల్లి, మందాపూర్, రెడ్డిపల్లి, వెంకట్‌రావుపేట, రాంపూర్, గొల్లకుంట తండా, నడిమితండా, గాండ్లబావితండాల్లో పాడి రైతులు ఉన్నారు. గేదెలు, అవులను పెంచుతూ పాలు విక్రయిస్తారు. ఈ ప్రాంత రైతులు రోజు రెండు వేల లీటర్ల వరకు పాలను దళారులకు అమ్ముతున్నారు. కానీ దళారులు మాత్రం ప్యాడీ లేదని తక్కువ ధర చెల్లిస్తూ అధిక ధరకు విక్రయిస్తున్నారు.

16 ఏళ్ల క్రితం అల్లాదుర్గంలో పాలకేంద్రం ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. పాలకేంద్రానికి సంబంధించిన సామగ్రిని కొనుగోలు చేసి పాత ఐకేపీ కార్యాలయంలో ఉంచారు. అప్పటి నుంచి కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో లక్షలాది రూపాయల విలువైన సామగ్రి వినియోగించక ముందే తుప్పు పట్టిపోతోంది. పాల కేంద్రానికి సంబంధించిన సామగ్రి జనరేటర్, కూలింగ్ మిషన్, ఇతర సామగ్రి కార్యాలయంలో వృథాగా పడేశారు.


తుప్పుపడిన పాలకేంద్రం సామగ్రి

సంబంధిత శాఖ అధికారులు స్పందించి పాలకేంద్రం సామగ్రిని వినియోగంలోకి తెచ్చి కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అల్లాదుర్గంలో భవనం చూయిస్తే పాల కేంద్రం ఏర్పాటు చేస్తామని జిల్లా పశుసంవర్ధన శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ చెప్పారు. భవనం ఉంటే ప్రస్తుతం ఉన్న సామాగ్రిని వినియోగంలోకి తెస్తామన్నారు. ఈ విషయంపై మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.


అల్లాదుర్గం పీఆర్ కార్యాలయంలో వృథాగా జనరేటర్

ఘనంగా నవగ్రహ ప్రతిష్ఠోత్సవం

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని గాంధారిపల్లిలో సోమవారం నవగ్రహ ప్రతిష్ఠోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరై నవ గ్రహాలకు పూజలు చేశారు. అనంతరం హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయన వెంట పాపన్నపేట ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, సర్పంచ్‌లు మహిపాల్‌రెడ్డి, శ్రీనునాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


ఉత్సవంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

వేధింపులకు గురిచేస్తే ఊరుకోం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

పాపన్నపేట(మెదక్): అధికారులను వేధింపులకు గురిచేస్తే వారిని ఊరుకోమని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు హెచ్చరించారు. సోమవారం ఎంపీపీ చందన అధ్యక్షతన నిర్వహించిన పాపన్నపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పొడిచన్‌పల్లి ప్రత్యేక అధికారి వెంకట రమణమ్మ మాట్లాడుతూ.. గ్రామంలో కొంత మంది నాయకులు తనకు ఫోన్ చేసి వేధింపులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో రాజకీయాలు పక్కన బెట్టాలని అన్నారు. రాజకీయ కక్షలతో అధికారులను బెదిరిస్తే చర్యలు ఉంటాయన్నారు. గ్రామాభివృద్ధికి అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేయాలని కోరారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎంపీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొత్తపల్లి అనంతుని వాగు బ్రిడ్జిపై మట్టి రోడ్డు ఉండటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం మల్లంపేటలో ఆయన శివాజీ విగ్రహ ఏర్పాటు, సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. యూసుఫ్ పేటలో శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. గాంధారిపల్లి, శానాయపల్లి, కొడుపాక గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, కోఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేశ్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గోవింద్ నాయక్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ కిషన్‌రెడ్డి, ప్రత్యేక అధికారులు, ఎంపీటీసీలు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు


బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో సోమవారం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బట్టెమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. ముందుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఓడిబియ్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం డప్పుచప్పుళ్లు, శివసత్తుల శిగాలు, చిన్నారుల నృత్యాల మధ్య బోనాలు ఊరేగించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు శంకరయ్య, గ్రామస్తులు రామకృష్ణయ్య, నర్సింలు, వెంకయ్య, వీరయ్య, మధు, చెన్నయ్య, అంజయ్య, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించండి

మెదక్ కలెక్టరేట్: అంగన్‌వాడీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, కార్యదర్శి నర్సమ్మ డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ రాజర్షిషాకు అంగన్‌వాడీ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులకు డిసెంబర్, జనవరి నెలల వేతనాలు చెల్లించకపోతే ఎలా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాల్లో తల్లులకు, గర్భిణులకు, పిల్లలకు పోషకాహారం అందించే వారికే వేతనాలు చెల్లించకపోతే ఎట్లా పనిచేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు.

వైభవంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవాలు


దుర్గమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో దుర్గమ్మ తల్లి ఆలయ మూడో వార్షికోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆలయం వద్ద గణపతి పూజ, శుద్ధిపుణ్యాహవాచనం, కలశస్థాపన, అఖండ దీపారాధన, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. నేడు అమ్మవారికి బోనాల ఊరేగింపు ఉంటుందన్నారు.

వరి పొలాల పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలో పర్యటించిన కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం దుంపలకుంటలో సీఎస్‌ఈ సెంటర్‌లో కొనసాగుతున్న పీఎం కిసాన్ కేవైసీ నమోదును పరిశీలించారు. ఏఈఓ అంబిక, రైతులు ఉన్నారు.


పీఎం కిసాన్ కేవైసీని పరిశీలిస్తున్న ఏడీఏ

భూమికి హద్దులు వేయండి

చేగుంట(తూప్రాన్): మండలంలోని చిన్నశివునూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు వేయించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిప్రతం అందించినట్లు మాజీ సర్పంచ్ అశోక్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెదక్‌లో కలెక్టర్ రాజర్షిషాను కలిసి చిన్నశివునూర్ గ్రామ శివారులో సర్వే 55 సర్వే నంబర్‌లో 67 ఎకరాల భూమి ఆక్రమణకు గురైనట్లు తెలిపారు. కబ్జాకు గురైన స్థలం సర్వేచేసి హద్దులు వేస్తే అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందన్నారు.

కరాటేలో విద్యార్థుల సత్తా

దుబ్బాక: మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 13 మంది కరాటేలో సత్తా చాటారని కరాటే మాస్టర్ శ్రీకాంత్ తెలిపారు. రుద్రమదేవి షోటాకాన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్, కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన పోటీల్లో 2 వేల మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలో 13 మందిలో 3 గోల్డ్ , 4 సిల్వర్, 6 బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. దుబ్బాక ప్రభుత్వ బాలికల పాఠశాలకు చెందిన శ్రీజ, చెల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రణవి, రమ్యశ్రీ గోల్డ్‌మెడల్స్ సాధించారన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మల్లికార్జునస్వామి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం కౌడిపల్లిలో మల్లికార్జునస్వామి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కౌడిపల్లిలో గోకుల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి జాతర ఘనంగా జరుగుతోంది. సోమవారం ఒగ్గు అర్చకులు శేఖర్ బృందం ఆధ్వర్యంలో యాదవ సంఘం సభ్యులు మల్లన్న కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, ఎంపీటీసీ మంజుల శివాంజనేయులు, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, నాయకులు కాంతారావు, రాజు, శేఖులు, అమర్‌సింగ్, నర్సింలు యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కౌడిపల్లిలో మల్లికార్జునస్వామి కల్యాణాన్ని తిలకిస్తున్న మదన్‌రెడ్డి

ఘనంగా స్వయంపాలన దినోత్సవం


ఉపాధ్యాయులతో విద్యార్థులు


శభాష్‌పల్లి పీఎస్ పాఠశాలలో విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అజ్జమర్రి ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎం నరేష్, ఉపాధ్యాయులు వెంకటకృష్ణ, కనకయ్య, షేక్‌మధార్, ఎస్ఎంసీ చైర్మన్ వీరాస్వామి అభినందించారు.

స్వయంపాలన దినోత్సవం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని శభాష్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సోమవారం స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా నారాయణరెడ్డి



చేగుంట(తూప్రాన్): బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా నారాయణరెడ్డిని నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండలాధ్యక్షుడి నియామకంపై చర్చించారు. అందరి అభిప్రాయం మేరకు చేగుంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా నారాయణరెడ్డిని ప్రకటించారు. ఈ మేరకు అతన్ని ఎమ్మెల్యే అభినందించారు.

◆ కొల్చారం ఎంపీడీఓగా కృష్ణమూర్తి



కొల్చారం(నర్సాపూర్): మండల నూతన ఎంపీడీఓగా కృష్ణమూర్తి సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు.

◆ మైక్ సెట్ అందజేత

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలోని వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి నాలచెర్వు రమేశ్‌గౌడ్ రూ.15 వేలు విలువజేసే మైక్‌సెట్ అందజేశారు. హెచ్‌ఎం సాంబయ్య, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ సన్మానం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్‌ఐ రంజిత్‌రెడ్డిని సోమవారం ఎంపీపీ రాజునాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్ వివిధ గ్రామాల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాయకులు దుర్గారెడ్డి, శివాంజనేయులు, కాంతారావ్, శ్యాంసుందర్‌రావ్, లింగం, మహిపాల్‌రెడ్డి, అమర్‌సింగ్, కిషోర్‌గౌడ్, నరహరి, రాజు, యాదుల్ తదితరులు పాల్గొన్నారు.

◆ కంప్యూటర్ల బహూకరణ



చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి జెడ్పీపాఠశాల ఐటీ ల్యాబ్ అభివృద్ధికి మహవీర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్లు బహూకరించారు. సోమవారం హైదరాబాద్‌కు చెందిన మహవీర్ ఇంటర్నేషనల్ సంస్థ 13 కంప్యూటర్లు, డెస్కులు, స్పోర్ట్స్ సామగ్రిని అందించారు. కార్యక్రమంలో మహవీర్ సంస్థ ప్రతినిధులు బాదల్, ఐన్, ప్రీతం, రవి, వికాస్, రేష్మా, రష్మి, శ్రీనివాసన్, హెచ్‌ఎం మురళి మోహన్, రామాకృష్ణ, పీడీ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ ఉచిత వైద్యశిబిరం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కౌడిపల్లి, కూకుట్లపల్లి గ్రామాల్లో సంగారెడ్డి ఎంఎన్ఆర్ ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులకు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డాక్టర్లు ప్రదీప్, పరాస్, నిఖిల వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పీఆర్ఓ బేతయ్య వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

◆ గ్రీన్ షేడ్ నెట్ ఏర్పాటు చేయండి



నర్సాపూర్ రూరల్: నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు ఎండ తగలకుండా గ్రీన్ షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ ధులత గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని మాడాపూర్, రామచంద్రాపూర్ గ్రామాల్లోని నర్సరీలను సందర్శించారు. హరితహారం కోసం పెంచుతున్న మొక్కలను కాపాడేందుకు రెండుసార్లు నీరు పెట్టాలని చెప్పారు. నర్సరీలు ఆయా రకాల కొత్త విత్తనాలతో ముక్కలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మాడాపూర్ కార్యదర్శి రవి పాల్గొన్నారు.

◆ మల్లికార్జునస్వామి కల్యాణం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఆగ్రహారం గ్రామంలో మల్లికార్జునస్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. సోమవారం ఇందులో భాగంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నరేందర్, యాదవరావు, నాగరాజు పాల్గొన్నారు.

◆ హుండీ లెక్కింపు



నిజాంపేట(మెదక్): మండల పరిధిని చల్మెడ గ్రామ శివారులో జరిగిన తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం హుండీ లెక్కింపు ఈఓ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు తిరుమలనాథ స్వామి వారి హుండీని నూతన కమిటీ సభ్యులందరు కలిసి లెక్కించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ.. ఆలయ హుండీ లెక్కింపు పూర్తి చేసిన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రూ.14,8712గా వచ్చిన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

శివాజీ అడుగుజాడల్లో నడవాలి


నర్సాపూర్ పట్టణంలో శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్


రామాయపల్లిలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత


తూప్రాన్‌లో ..


రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో..


రామాయంపేటలో శోభాయాత్ర

జిల్లా వ్యాప్తంగా సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. శివాజీ అడుగుజాడల్లో అందరూ నడవాలని పేర్కొన్నారు.


నార్సింగి మండలం నర్సంపల్లిలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు